www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | బుధ వారం, 17 ఆగస్టు 2022 | ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు | సంపుటి - 07, సంచిక-127 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

- ఉద్యమంలో లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు
- ఎన్నికలు వస్తే రకరకాల వాళ్లు వస్తుంటారు
- గుంటనక్కల్లా వచ్చి పీక్కతినకుండా జాగ్రత్త పడాలి
- పెన్షన్లు,రైతుబంధు,ఉచిత విద్యుత్,ఇంటింటికి నీరు మన ఘనతే
- వికారాబాద్ సభలో సింఎం కెసిఆర్ ఉద్ఘాటన



**వికారాబాద్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** తాను కలలు కన్న బంగారు తెలంగాణ త్వరలోనే వస్తుందని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 57ఏండ్ల నిండిన 10 లక్షల మందికి నిన్నటి నుంచి పెన్షన్లు ఇస్తున్నామ న్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాష్ట్రం ఏర్పడకపోతే ఇవాళ వికారాబాద్ జిల్లా అయ్యేదా అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో నవ్విన వాళ్లు ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారని చెప్పారు. ఉద్యమం లో లేనోళ్లు అడ్డుపొడుగు మాట్లాడు తున్నారని, మాట్లాడేవాళ్లు మాట్లాడుతూనే ఉంటారని, ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికలు వస్తే రకరకాల వాళ్లు వస్తుంటారని, ప్రజలు అన్నీ విని ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులతో ఇప్పుడున్న పరిస్థితులను బేరీజ్ వేసుకోవాలని కోరారు. తెలంగాణను గుంటనక్కలు వచ్చి పీక్కతినకుండా ప్రజలు జాగ్రత్తపడాలన్న సీఎం... మోసపోతే గోసపడే పరిస్థితులు వస్తాయని చెప్పారు. 58 ఏళ్ల సమైక్య పాలనలో గోస పడ్డామని స్పష్టం చేశారు. ఎనిమిదేళ్ల అధికారంలో ఉండి మోడీ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు. మేలు చేయకపోగా రైతు బంధు వంటి పథకాలు ఉచిత పథకాలని, వాటిని రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపారు. బీజేపీ నాయకుల మాటలు నమ్మితే మోటర్లకు మీటర్లు వస్తాయన్నారు. మన సంపదను మొత్తం దోచి పెద్ద పెద్ద షావుకారులకు ఇస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సవాల్ విసిరారు. రైతు బీమా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న కేసీఆర్... రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు. ఒంటరి మహిళలు, వృద్ధులకు, భర్తలు చనిపోయిన ఆడవారికి గతంలో కేవలం 200 రూపాయల పెన్షన్ దక్కేదని, ఇప్పుడు రూ. 2016 టంచన్‌గా ప్రతినెలా 36 లక్షల మందికి అందిస్తున్నామని కేసీఆర్ అన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం, 57 ఏళ్ల పైబడిన వారికి కూడా పెన్షన్ ఇచ్చే నిర్ణయం తీసుకున్నాం. 10 లక్షల పెన్షన్లు మంజూరు చేశామన్నారు. దివ్యాంగులకు కూడా నెలకు రూ.3016 ఇచ్చి ఆదుకుంటున్నాం. ఆడపిల్లల పెళ్లికి కులమతాలతో సంబంధం లేకుండా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ స్కీంలతో ఆదుకుంటున్నామని అన్నారు. ఆస్పత్రులలో ఎలా ప్రసవాలు జరుగుతున్నాయో, వారికి కేసీఆర్ కిట్‌లు ఎలా అందిస్తున్నామో అందరికీ తెలుసు. ఇవి మిగతా రాష్ట్రాల్లో ఎక్కడా లేవని సిఎం అన్నారు. పేదలను, అభాగ్యులను ఆదుకునేందుకు పెన్షన్లు ఇస్తున్నమని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాతనే కరెంటు బాధలు పోయాయి. గతంలో కరెంటు ఎప్పుడొస్తదో? ఎప్పుడు రాదో? ఎన్ని మోటార్లు కాల్తయో? ఏసిన పంట పండుతదో లేదో తెల్వదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు వ్యవసాయానికి, పరిశ్రమలకు, దుకాణాలకు, ఇళ్లకు 24 గంటలూ అత్యుత్తమ విద్యుత్ అందించే రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. మంచి నీళ్ల బాధ పోయింది. కరెంటు బాధ పోయింది. సంక్షేమం చేసుకుంటున్నమన్నారు. కర్ణాటక ప్రజలు తమను తెలంగాణలో కలిపేయండి లేదా తెలంగాణలోని పథకాలను అమలు చేయాలని ఎమ్మెల్యేలను కూర్చోబెట్టి అడుగుతున్నారు. తాండూరు వెళ్తూ ఉండే వాళ్లకు ఈ విషయం బాగా తెలుసు. గతంలో రైతులు నీళ్లు, కరెంటు లేక.. హైదరాబాద్ వచ్చి కూలీలుగా, ఆటోరిక్షావాలాలుగా పనిచేసేవారు. కానీ ఈరోజు పల్లెప్రగతి కార్యక్రమాలతో రైతాంగం అంతా ధీమాగా ఎకరానికి రూ.10 వేల రూపాయల పంట పెట్టుబడి తీసుకుంటున్న ఒకే ఒక రైతు ఇండియాలో తెలంగాణ రైతు అని అన్నారు. రైతులకు ఉచిత కరెంటే కాదు, ప్రాజెక్టులు ఉన్న చోట ఉచితంగా నీరు అందిస్తున్నాం. గతంలో ఉన్న నీటి బకాయిలు కూడా రద్దు చేశాం. గతంలో ప్రమాదాల్లో రైతులు చనిపోతే ఆపద్బంధు అని చెప్పి రూ.50 వేలు ఇచ్చేవాళ్లు. అది కూడా ఆరేడు నెలలపాటు ప్రభుత్వాఫీసుల చుట్టూ తిరిగితే.. ఏ పదివేలో ఇచ్చి మిగతావి మేసేవాళ్లు మేసి మిగతావి రైతులకు ఇచ్చేవారు. పల్లె సీమలు పచ్చదనంతో కళకళలాడాలి, వ్యవసాయ స్థిరీకరణ జరగాలి, పల్లెల్లో ఉన్న వారందరికీ పనులు దొరకాలనే ఆలోచనతో ప్రభుత్వం నేడు ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే గుంట భూమి ఉన్న రైతు చనిపోయినా కూడా పదిరోజులు తిరగకముందే రైతుభీమా కింద రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఏ ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా.. ఎవరికీ లంచాలు పొందే అవకాశం లేకుండా.. నేరుగా ఖాతాలో జమ అవుతున్నాయని పేర్కొన్నారు.

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

నదిలో బస్సుపడి ఏడుగురు జవాన్ల మృతి



**శ్రీనగర్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** జమ్ముకశ్మీర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. పహల్గామ్‌లోని ఫ్రిస్లాన్ చందన్వారి రోడ్డు ప్రాంతంలో భద్రతా బలగాల వాహనం ప్రమాదానికి గురై నదిలో పడిపోయింది. బస్సు బ్రేకులు ఫెయిలవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఏడుగురు ఐటీబీపీ జవాన్లు చనిపోయారు. చాలా మంది సైనికులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని అధికారులు ఆసుపత్రికి తరలిస్తున్నారు. 'మంగళవారం ఉదయం 39 మంది ఐటీబీపీ జవాన్లతో ప్రయాణిస్తున్న బస్సు.. బ్రేక్‌లు ఫెయిల్ కావడంవల్ల పక్కన ఉన్న నదిలో పడిపోయింది. ఘటనాస్థలికి అధికారులు చేరుకున్నారు. అపార ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. అయితే బస్సులోని జవాన్లంతా అమర్‌నాథ్ యాత్రకు సంబంధించిన విధులు నిర్వర్తించి తిరిగి వస్తున్నారని ఐటీబీపీ అధికారులు తెలిపారు.

## నేడు లాసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** మూడేండ్లు, ఐదేండ్ల లా కోర్సులతోపాటు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన లా, పీజీలాసెట్ ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మధ్యాహ్నం 3:30 గంటలకు విడుదల చేయనున్నారు. జూలై 20, 21 తేదీల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు 82.46 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

## తెలంగాణ ఏర్పాటు వల్లనే వికారాబాద్‌కు జిల్లా

- ఇక్కడి అనంతగిరి కొండలకు ప్రత్యేకత ఉంది
- నూతన కలెక్టరేట్ ప్రారంభించిన సిఎం కెసిఆర్
- తెలంగాణ భూముల ధరలకు రెక్కలొచ్చాయి
- కలెక్టరేట్ ప్రారంభసభలో సిఎం కెసిఆర్ వెల్లడి

**వికారాబాద్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** వికారాబాద్ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ, దేశ వ్యాప్తంగా అనంతగిరి కొండలకు ప్రత్యేక పేరుందన్నారు. ఇక్కడి టీబి దవాఖానా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.. వికారాబాద్ జిల్లాలో నూతన



3వ

## వ్యవస్థలను అవమానిస్తున్న కెసిఆర్

- గవర్నర్‌కు అడుగడుగునా అవమానాలే
- ఎట్‌హోం కార్యక్రమానికి డుమ్మా కొట్టడం దారుణం
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యవస్థలను అవమానిస్తున్నారని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. గవర్నర్ తేనేటి విందుకు హాజారు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తులను, వ్యవస్థలను గౌరవించని దుస్థితిలో కెసిఆర్ ఉన్నారని ఘాటుగా విమర్శించారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని.. ఆమహానీయునికి నివాళులర్పించారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సమాజంలో వ్యక్తులు శాశ్వతం కాదని.. వ్యవస్థలు శాశ్వతమన్నారు. కేసీఆర్ ఈరోజు ఉంటారు, రేపు పోతారు కాని వ్యవస్థలు ఎప్పటికి ఉంటాయన్నారు. ఓటమి భయంతోనే కేసీఆర్ తప్పుల

2వ

## వజ్రోత్సవాల్లో 3వేల అడుగుల జెండా ప్రదర్శన

జాతీయ గీతాలాపనలో పాల్గొన్న మంత్రి నిరంజన్



**వనపర్తి, ఆగస్ట్ 16 (సమ సమాజం):** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఓ అద్భుత ఘట్టమని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వజ్రోత్సవాల నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన సందర్భంగా మంత్రి స్వయంగా తయారు చేయించిన 3 వేల అడుగుల పొడవైన జాతీయజెండాను ప్రదర్శించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు జాతీయ జెండాను ప్రదర్శించారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రికార్డు స్థాయిలో మూడు కిలోమీటర్లు పొడవు జాతీయ జెండా ప్రదర్శించడం ఓ అద్భుత ఘట్టం అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన పోరాటయోధుల్ని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకే సీఎం కేసీఆర్ 2 వారాల పాటు భారత స్వాతంత్య్ర వజ్రోత్సవ సంబురాలకు రూపకల్పన చేశారన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్

విద్యార్థులతో కలసి సామూహిక జనగణమన



**నిర్మల్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో విద్యార్థులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. శాంతి కపోతాన్ని, త్రివర్ణపు బెలున్లను గాల్లోకి ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు జాతీయ జెండాలు చేతబట్టుకుని.. నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వాతంత్య భారత వజ్రోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఈ రోజు చారిత్రాత్మక సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కె. విజయలక్ష్మిరెడ్డి, కలెక్టర్ ముశ్రరఫ్ పారూఖీ అలీ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో యువత లక్ష్యాలు సాధించాలి

సామూహిక గీతాలాపనకు గుత్తా పిలుపు



**నల్లగొండ, ఆగస్ట్ 16 (సమ సమాజం):** అమరుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న రంగాల్లో విజయాలను సాధించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా సందర్భంగా వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఎస్పీ రెమా రాజేశ్వరి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ కమిషనర్ రమణ చారి, జడ్పీ ఎలోర్ లీడర్ పాశం రాం రెడ్డి పాల్గొన్నారు.

## సంపాదకీయం

# రాజకీయ అవినీతి.. దేశానికి పట్టిన అతిపెద్ద చీడ !

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత 75వ స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముదాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరేవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసుకోవాలి. నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం,మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతు న్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా మార్చారు. ఇడి కేసులంటే వేధింపు లుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. ఇటీవల బెంగాల్లో మంత్రి పార్థాఛటర్జీ కేసు తీసుకుంటే అవినీతి ఎంతగా వేళ్లూనుకుందో గుర్తించాలి. నీతులు వల్లిలంచే మమతా బెనర్జీ, శరద్ పవార్, కాంగ్రెస్ నేతల లాంటి వారు అవినీతికి కొమ్ముకాశారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహారాధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించ డంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్థ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగు తున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యల పై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కరోనా మహమ్మారి తర్వాత ఈ పరిణామం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. కరోనా సృష్టించిన విషవలయంలో చిక్కుకున్న ప్రజలు అనేకానేక సమస్యలతో సతమతమవుతున్నారు. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. ప్రజాస్వామ్యం వర్థిల్లుతోంది... దినదిన ప్రవర్థమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. కరోనా మహమ్మారిపై భారత్ సాగించిన పోరాటాన్ని ప్రపంచమంతా హర్షించింది. మానవ చరిత్రలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని మనం చేపట్టాం. కరోనా టీకాలను దేశీయంగానే తయారు చేసుకున్నాం. టీకా డోసుల పంపిణీలో 200 కోట్ల మార్కును గత నెలలోనే దాటేశాం. మహమ్మారిని నియంత్రించే విషయంలో అభివృద్ధి చెందిన కొన్ని దేశాల కంటే భారత్ గొప్ప విజయాలు సాధించింది. అలాగే వ్యాక్సిన్‌ను పేద దేశాలకు కూడా పంపిణీ చేశాం. కాదనలేం. కరోనాను తరిమికొట్టడంలో ఎవరికి వారు కృషి చేశారు. కొత్తగా ఎదురైన సవాళ్లను అధిగమించాం. ఇందుకు మన సైంటిస్టులు, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయాలి. కరోనా వైరస్ ఎందరో జీవితాలను బలితీసుకుంది.ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసింది. అలాగే మన ఆర్థిక వ్యవస్థ కూడా అతలాకుతలం అయ్యింది. ఈ సంక్షోభం వల్ల తలెత్తిన పరిణామాలతో ఎన్నో దేశాలు సతమతమయ్యాయి. భారత్ వేగంగా కోలుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగే ప్రయత్నాల్లో ఉంది. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్య లను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం కలుగుతుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహదపడు తున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగ పడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. పేదలకు సొంతిల్లు అనేది ఇంకా కలగానే మిగిలి పోయింది. స్వత్రంత్రగా ఇల్లు కట్టుకునే పరిస్తితి లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజల ను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ధి సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. పేదల ఈతిబాధలు తొలగిపోగలవు. ఇందుకోసం పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాల్సి ఉంది.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే

ఎన్నికల్లో కలసి పోవడం ఖాయం ● బిజెపిలో చేరిన చౌటుప్పల్ ఎంపీపీ ● కెసిఆర్ వైఖరితోనే పార్టీని వీడుతున్నారన్న ఈటెల



**యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 16 (సమ సమాజం):** కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ముందుగానీ తరువాత గానీ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని అన్నారు. చౌటుప్పల్ ఎంపీపీ తాడురి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ, మండల టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పెద్దిటి బుచ్చి రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కంది లక్ష్మా రెడ్డిలు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హుజూరాబాద్ ప్రజలు చెంప చెళ్లుమనిపించినా సీఎం కేసీఆర్ కు బుద్ధిరాలేదని మండిపడ్డారు. కేసీఆర్ వైఖరిపై పార్టీ నేతలకు వెగటు పుట్టి టీఆర్ఎస్ నుంచి బయటకు వస్తున్నారని అన్నారు. గులాబీ కండువాను వదిలేస్తున్న వారిపై కేసులు పెట్టి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆరోపించారు. సొంత పార్టీ నేతలకే వెల కడుతున్న నీచమైన పార్టీ టీఆర్ఎస్ అని ఈటల రాజేందర్ మండిపడ్డారు. పిచ్చివేషాలు వేసి లొంగదీసుకుంటామంటే తెలంగాణ సమాజం లొంగదని స్పష్టం చేశారు. టీఆర్ఎస్?ను ఎదుర్కొనే ఏకైక పార్టీ బీజేపీయే అన్న ఈటల.. బీజేపీ కార్యకర్తలు, నాయకులు మనోనిబ్బరం కోల్పోవద్దని సూచించారు. ఇన్నేళ్లు కష్టపడి పనిచేశామని, మరో 6 నెలలు ఇలాగే కష్టపడితే అధికారం మనదే అని భరోసా ఇచ్చారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కి మునుగోడు టికెట్ ఇవ్వొద్దన్న అసమ్మతి నేతలను లీడ్ చేసి వెంకట్‌రెడ్డి గ్రూపు సమావేశం నిర్వహించారు. భూ వివాదాలతో వెంకట్‌రెడ్డిపై చౌటుప్పల్ పోలీసులు పలు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాదూరి వెంకట్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించడం అర్ధరాత్రి కలకలం రేపింది. మునుగోడు ఉప ఎన్నికతో అధికార టీఆర్ఎస్ పార్టీలో మరోసారి గందరగోళం నెలకొంది. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి వ్యతిరేకంగా గళం విప్పడంతో పోలీసులు అర్థరాత్రి అరెస్టులకు తెరలేపారు. ఇదే క్రమంలో హైదరాబాద్, వనస్థలిపురం, తంగిరిళ్ళ అపార్టుమెంట్లో నివాసం ఉంటున్న చౌటుప్పల్ టీఆర్ఎస్ ఎంపీపీ తాదూరు వెంకట్ రెడ్డి ఇంటిని ఎస్వోటీ , సీసీఎస్ పోలీసులు చుట్టుముట్టారు. అరెస్టు చేసేందుకు యత్నించారు. చివరకు వెంకట్ రెడ్డి బీజేపీలో చేరడంతో మునుగోడు రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి.

# ప్రపంచానికి దారిచూపిన మహాత్ముడు

## సామూహిక జాతీయగీతాలాపనలో మంత్రి జగదీశ్




**యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 16 (సమ సమాజం):** అహింసాయుత మార్గాన్ని ఆయుధంగా మలచుకుకొని.. ప్రపంచానికి సరికొత్త సిద్ధాంతాన్ని అందించిన యోధుడు గాంధీజీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లో సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని మాట్లాడారు. అహింస అనే ఆయుధంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. అలాంటి మహనీయుల గొప్పతనాన్ని నేటి తరానికి తెలియ జెప్పాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. అందులో భాగంగానే వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు. గాంధీజీని అగౌరపరిచేలా కొన్ని దుష్ట శక్తులు బయలు దేరాయన్నారు. వాటన్నింటికి చరమ గీతం పాడి వర్తమాననికి స్వాతంత్య సంగ్రామం, దాని విశిష్టతను నేటి తరాలకు అందించాలనే బృహత్తర ఆలోచన తోటే వజ్రోత్సవాలకు సీఎం కేసీఆర్ అంకురార్పణ చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, శాసనమండలి సభ్యుడు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే కిశోర్ కుమార్, శానంపూడి సైదిరెడ్డి, నోముల భగత్, బొల్లం మల్లయ్య యాదవ్, మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జ్ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

సామూహిక జాతీయ గీతాలాపనతో పులకరించిన నేల
జనగణమనతో ఊరూవాడా, పల్లె పట్టణం మమేకం
ఆబిడ్స్‌లో జాతీయ గీతాలాపనచేసిన సిఎం కెసిఆర్
ఎక్కడిక్కడే నిలిచి చెయ్యెత్తి జైకొట్టిన జనం

**హైదరాబాద్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. స్వాతంత్య వజ్రోత్స వాల్లో భాగంగా సామూహిక జాతీయ గీతాలాపన ఉద్వేగభరితంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన ప్రశాంతంగానే కాదు.. గ్రాండ్ సక్సెస్ అయ్యింది. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం మార్మోగింది. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ అంతటా భారత జాతీయ గీతం 'జనగణమన' ఆలాపనతో ఊరూ, వాడా..ప్లలె, పట్నం దద్దరిల్లింది. సరిగ్గా 11.30 గంటలకు రాష్ట్రంలోని విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు అంగన్‌వాడీ తదితర సెంటర్లో సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. కాగా, హైదరాబాద్‌లోని అబిడ్స్ జీపీఎస్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరై జనగణమన ఆలపించారు. సీఎం వెంట మంత్రులు, తదితరులు ఉన్నారు.మంగళవారం ఉదయం 11గం.30ని. ప్రాంతంలో రాష్ట్రవ్యాప్తంగా అందరూ జనగణమన ఆలపించాలని టీఆర్ఎస్ ప్రభుత్వం కోరిన వెంటనే అందుకు తగ్గట్లుగా ప్రజలంతా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 3వ

# రైతుబంధు పేరుతో మోసం చేస్తున్న కెసిఆర్

● కేంద్రం ఇచ్చిన బియ్యంతో బ్లాక్ మార్కెట్ దందా
● కెసిఆర్ పాలనలో రైతులకు తీవ్ర ఇబ్బందులు
● నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఫైర్



నిజామాబాద్,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ)): రైతుబంధుతో రాష్ట్ర రైతులను కేసీఆర్ మభ్యపెడుతున్నారని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన బియ్యంతో బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడిన దుర్మార్గులు టీఆర్ఎస్ నాయకులని ఫైర్ అయ్యారు.మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో వేల్పూర్ క్రాస్‌రోడ్డులో జరిగిన రైతు ధర్నాలో ఎంపీ అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో రైతులు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తోందని, వడ్ల కొనుగోళ్లలో కేసీఆర్ ప్రభుత్వం నయా పైసా ఖర్చు పెట్టలేదని చెప్పారు. ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని కేసీఆర్ పై మండిపడ్డారు. ఇటీవలి వరదలకు రైతులు ఇబ్బందులు పడుతోంటే అవేమీ పట్టించుకోకుండా సీఎం కేసీఆర్, మంత్రులు జల్సా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వి ఓటు బ్యాంక్ రాజకీయాలన్న అర్వింద్... రైతు రాజ్యం మోడీతోనే సాధ్యమని చెప్పారు. తనకంటే ముందు ఎంపీగా ఉన్న కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు పేరుతో కాలయాపన చేసిందని, కానీ తాను ఎంపీగా గెలిచిన 5 నెలల్లోనే పసుపు రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్రాన్ని ఒప్పించానని బీజేపీ ఎంపీ అర్వింద్ చెప్పారు. దిగుమతులు తగ్గించి నిజామాబాద్ నుంచి విదేశాలకు పసుపును ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. పసుపుకు అధిక మద్దతు ధర ఇవ్వడంతోపాటు పెద్ద మొత్తంలో బాయిలర్లు, టార్పాలిన్లు ఇచ్చామన్నారు. స్పైస్ బోర్డు ఎక్సెటెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసి రూ.30 కోట్ల నిధులు తెచ్చానని అర్వింద్ పేర్కొన్నారు. తనకంటే ముందు ఎంపీగా ఉన్న కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు పేరుతో కాలయాపన చేసిందని మండిపడ్డారు. బాల్కొండ నియోజకవర్గ పసుపు రైతులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు జోస్యం చెప్పారు. దుబ్బాకలో జరిగిన రైతు ధర్నాలో రఘునందన్ రావు మాట్లాడుతూ... స్పైస్ బోర్డుకు, పసుపు బోర్డుకు తేడా తెలియని వ్యక్తి మంత్రి ప్రశాంత్ రెడ్డి అని విమర్శించారు. తాళ్ళ రాంపూర్ సొసైటీ అక్రమాలు మంత్రి ప్రశాంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగాయని ఆరోపించారు. ధర్నాలో పాల్గొనొద్దని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు పెట్టినా... రైతులు పెద్ద సంఖ్యలో ధర్నాకు హాజరుకావటం చూస్తే మంత్రి ప్రశాంత్ రెడ్డి పని అయిపోనట్లేనని అర్థమవుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే షుగర్ ఫ్యాక్టరీ తెరుస్తానని... చెరుకు, పసుపు పరిశోధన కేంద్రాలను తెస్తానని చెప్పిన కేసీఆర్... ఎనిమిదేళ్లయినా తన హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ అని ప్రకటించిన కేసీఆర్... మాట తప్పారని విమర్శించారు. కేంద్రం మద్దతు ధర ఇవ్వడం లేదని టీఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెబుతున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తోందని స్పష్టం చేశారు. ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయన్నారు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు జరగుతున్నాయన్న ఆయన... రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద లక్షల సంఖ్యలో మోడీ ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తోందన్నారు. కొత్త రాష్ట్రానికి దళితుడే తొలి సీఎం అని ప్రకటించిన కేసీఆర్... తన మాటను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రతి నియోజకవర్గానికి 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పనులు ఎంతవరకు వచ్చాయని ఎద్దేవా చేశారు.

# వ్యవస్థలను అవమానిస్తున్న కెసిఆర్

(మొదటి పేజి తరువాయి) మీద తప్పులు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గవర్నర్ ఏర్పాటుచేసిన 'ఎట్ హోం' కార్యక్రమానికి గైర్హాజరై సంప్రదాయాలను కేసీఆర్ మంటగల్పు తున్నారని ఆరోపించారు. గవర్నర్ పర్యటనలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకపోవటం రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సర్కారు గవర్నర్‌ను అడుగడుగునా అవమానాలకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ సర్కార్‌ను ప్రజలు పాతరేయటానికి సిద్ధంగా ఉన్నారని..తన కాళ్ళ కింద భూమి కదలిపోతోందన్న ఆందోళనలో కేసీఆర్ ఉన్నారని అన్నారు. బండి సంజయ్ పాదయాత్రపై టీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయడాన్ని కిషన్ రెడ్డి ఖండించారు. నిరాశ, నిస్పృహతో కేసీఆర్ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఎప్పటికీ సీఎం కాలేదన్న ఫ్రస్టేషన్?లో కేసీఆర్ ఉన్నాడని..ప్రధాని మోడీ సహా కేంద్రానికి ఆయన సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ కు ఏం చేశారని.. దేశాన్ని ఉద్ధరిస్తావంటూ ప్రశ్నించారు. ఇంజనీర్ల సూచనలను పక్కనపెట్టి సొంత ఆలోచనతో సాగునీటి ప్రాజక్టులను నిర్మించి..ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. సెంటిమెంట్ తో ముఖ్యమంత్రి కుర్చీలో కేసీఆర్ ఎక్కువ కాలం కూర్చోలేదని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యవస్థలను, సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు. గవర్నర్ ని, వ్యవస్థని సీఎం కేసీఆర్ అవమాని స్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా గెలిచే పార్టీ బీజేపీ అని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. మునుగోడులో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. తమ పార్టీకి కేసీఆర్ భయపడుతున్నారని, కొడుకును సీఎం చేయలేకపోతున్నాననే ఆందోళన లో ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి ప్రధాని నరేంద్రమోదీ నచ్చకపోవచ్చని, దేశ ప్రజలకు నరేంద్రమోదీ అంటే ఇష్టమని తెలిపారు. టీఆర్ ఎస్ నాయకులు నిరాశ, నిస్పృ?పహలె ఉన్నారని.. అందుకే రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రపై దాడులు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# 2047 సరే..2022 వాగ్దానలా సంగతేంటి !

## ట్విట్టర్ వేదికగా ప్రధాని మోడీకి కెటిఆర్ ప్రశ్నలు

**హైదరాబాద్, ఆగస్ట్ 16 (సమ సమాజం):** గతంలో ప్రధాని మోదీ చేసిన వాగ్దానాలను గుర్తు చేస్తూ మంత్రి కేటీఆర్ నిలదీశారు. 2022 ఆగస్టు 15 నాటికి భారత్ ఎన్నో ఘనతలు సాధిస్తుందని గతంలో చేసిన ప్రసంగాలను మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. సోమవారం ఎర్రకోట వేదికగా 2047 కోసం ప్రధాని మోదీ తన ప్రసంగంలో కొన్ని లక్ష్యాలను నిర్దేశించారు. రానున్న 25 ఏళ్లలో ఆ టార్గెట్లను అందుకోవాలన్నారు.

# వేయికిలోమీటర్లు పూర్తి చేసుకున్న బండి యాత్ర

కెసిఆర్ పునాదులు కదులుతున్నాయన్న సంజయ్
ఓర్వలేకనే దాడులు తెగబడ్డారని మండిపడ్డ బండి
కెసిఆర్ పాలన తీరుపై మండిపడ్డ తరుణ్ చుగ్



**జనగామ, ఆగస్ట్ 16 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ మంగళవారం పాలకుర్తి మండలం, విస్నూర్ నుంచి ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకట స్వామి, మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, స్థానిక నేతలు పాల్గొన్నారు. విస్నూర్, లక్ష్మీనారాయణపురం, పాలకుర్తి, కడవెండి వరకూ పాదయాత్ర సాగనుంది. మంగళవారంతో బండి సంజయ్ వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. దేవరుప్పుల దాడి ఘటనల నేపథ్యంలో పాదయాత్ర రూట్‌లో పోలీసులు భారీగా మోహరించారు. ప్రజా సంగ్రామ యాత్రతో కేసీఆర్ పునాదులు కదులుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తమపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల రాజ్యాంగాన్ని బొంద పెట్టేందుకే ప్రజాసంగ్రామ యాత్ర చేపట్టినట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. పాలకుర్తి చౌరస్తాలో రోడ్ షో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నిజాం పాలన సాగుతోందని ఆరోపించారు. తాను వస్తున్నాననే పోలీసులు షాపులు బంద్ చేయించారని విమర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తీరును తీవ్రంగా తప్పుబట్టిన ఆయన.. తమ లిస్ట్ లో వరంగల్ సీపీ పేరు రాసుకున్నామని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఒకవేళ సర్కారు చేయని పక్షంలో మెడలు వంచి జరిపిస్తామని చెప్పారు. కేటీఆర్ డీజే టిల్లు అని, ముఖ్యమంత్రిని పాస్ పోర్టు బ్రోకర్ అని విమర్శించిన ఆయన ఖమ్మం హాస్పిటల్‌లో కేసీఆర్ మందు తాగుతూ దొంగదీక్ష చేశారని అన్నారు. ఖాసీం చంద్రశేఖర్ రజ్వీ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని బండి హామీ ఇచ్చారు. హుజూరాబాద్‌లో ఓటుకు పదివేలు ఇచ్చిన టీఆర్ఎస్ పార్టీ మునుగోడులో రూ.30 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చే పైసలు తీసుకొని బీజేపీకి ఓటేసి గడీల పాలన అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాత్రపై టీఆర్ఎస్ నేతల దాడిని ఆ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ తరుణ్ చుగ్ ఢిల్లీలో ఖండించారు. బెంగాల్ తరహా విధ్వంసాలకు టీఆర్ఎస్ పాల్పడుతోందన్నారు. టీఆర్ఎస్ గుండాలతో సంజయ్ యాత్రను ఆపాలని చూస్తున్నారు. ఎవరు ఎలాంటి కుట్రలు చేసినా ప్రజా సంగ్రామ యాత్ర ఆగదని స్పష్టం చేశారు. కేసీఆర్ అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. పోలీసుల తీరు కూడా సరిగ్గా లేదని అన్నారు. ముఖ్యమంత్రులు వస్తారు పోతారని... పోలీసులు న్యాయం వైపు ఉండాలని హితవుపలికారు. బీజేపీలో చేరికలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల నుంచి చాలా మంది నాయకులు బీజేపీలో చేరుతున్నారని చెప్పారు. అమిత్ షా మునుగోడు సభపై బుధవారం స్పష్టత ఇవ్వనున్నట్లు తరుణ్ చుగ్ వెల్లడించారు.

# ఘనంగా జాతీయ గీతాలాపన



**మెదక్, ఆగస్టు16 (సమ సమాజం):** ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ మాట్లాడుతూ... మెదక్ జిల్లా వ్యాప్తంగా భావితరాల వారికి స్ఫూర్తి నిచ్చేలా జాతీయ గీతాలాపన ఆలపించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు సామూహిక జాతీయ గీతాలాపన నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్లు, జంక్షన్లు, మైదానలలో జాతీయ గీతం నిర్దేశించిన సమయం ఉదయం 11:30 నిమిషాలకు సామూహిక జాతీయ గీతాలాపన చేయడం జరిగిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడి వారు అక్కడ నిలబడి జాతీయ గీతాలాపన చేశారని అన్నారు.

# 19వ తేదీన ముదిరాజ్ చలో జె.బి.యస్



**జోగిపేట్, ఆగస్టు16 (సమ సమాజం):** ముదిరాజ్ జాతి పిత బహుజన నాయకుడు హైదరాబాద్ తొలి మేయర్ స్వర్గీయ కొరివి క్రిష్ణ స్వామి ముదిరాజ్ గారి కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం కు ఈ నెల 19వ తేదీన ముదిరాజ్ ల చలో జె. బి. యస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. ముదిరాజ్ బంధువులందరు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం అల్లాదుర్గం గ్రామంలో ముదిరాజ్ సంఘ నాయకులు డోర్ పోస్టర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో అందోలు నియోజకవర్గ ముదిరాజ్ కన్వీనర్ డి. బి నాగభూషణం, నియోజకవర్గ ఇంచార్జ్ ఆంజనేయులు, ముదిరాజ్ నాయకులు చాపల వెంకటేశం అల్లాదుర్గం సర్పంచ్ ఆంజనేయులు, ముదిరాజ్ నాయకులు కనికంటిభూమయ్య, అరిగే నర్సింలు, కొన్యాల బుచ్చయ్య, కొన్యాల సాయిలు, నీళ్ల విరేశం నీళ్ల బేతయ్య, గొండ్ల సాయిలు, గొండ్ల నారాయణ, మురాడి రాములు, మురాడి ఆంజనేయులు, బొయిని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట



**మెదక్, ఆగస్టు16 (సమ సమాజం):** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ లోని క్యాంపు కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలి. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కింద పలు గ్రామాల 42 మంది లబ్ధిదారులకు రూ 26, 54,500/- విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఉచితంగా అందేలా చూస్తున్నారని చెప్పారు.అందులో భాగంగా మెదక్ పట్టణంలో ప్రభుత్వం 150 పడకల ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్, డయాగ్నస్టిక్, రక్తనిధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేదలకు ఉచితంగా విద్యను అందించాలనే సంకల్పంతో రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వచ్చే ఏడాది జిల్లా కేంద్రమైన మెదక్ లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజా గౌడ్, మెదక్ పట్టణం, పాపన్నపేట మండలం పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్, విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ శ్రీనివాస్, నాయకులు రాగి. అశోక్ లింగారెడ్డి, గడ్డమీదకృష్ణ గౌడ్, నగేష్, మధు, మహమ్మద్ హుస్సేన్, బాలరాజు, కిషన్, కిరణ్ నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక జాతీయ గీతాలపనలో మెదక్ ఎమ్మెల్యే



**మెదక్, ఆగస్టు 16 (సమ సమాజం):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు 11 గంటల 30 నిమిషాలకు మూకుమ్మడిగా జాతీయ గీతాలాపన చేసి మెదక్ నియోజకవర్గ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు దేశభక్తిని చాటుకున్నారు. మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తోపాటు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సైరన్ ఆగిన అనంతరం జాతీయ గీతాలపన చేశారు.కూడలి వద్ద ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో జాతీయ గీతాలాపన చేసి ప్రజలు దేశభక్తిని మూకుమ్మడిగా చాటుకున్నారు.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. స్వాతంత్ర పోరాటంలో అమరులైన త్యాగధనుల ఫలితంతోనే ఈ రోజు స్వేచ్ఛ వాయులను పీల్చుకుంటామని కొనియాడారు.

## కలెక్టరేట్లో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన



**మెదక్, ఆగస్టు 16 (సమ సమాజం):** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతంగా జరిగింది. మెదక్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైకుల ద్వారా జాతీయ గీతం వినిపించగానే మెదక్ జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమా సింగ్తో పాటు జిల్లా శాఖ అధికారులు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జిల్లా నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి చిన్న సాయిలు, జిల్లాయువజన క్రీడల శాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రజాక్, జిల్లా మత్స్య శాఖ అధికారిణి రజని, జిల్లా కలెక్టరేట్ ఏవో బలరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**ఆందోల్, జోగిపేట్, ఆగస్టు 16 (సమ సమాజం):** అందోల్-జోగిపేట్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో గల ట్యాంక్ బండ్ పై చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ని మంగళవారం అంధోల్ శాసనసభ్యులు క్రాంతి కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యంగా ఉన్నవారే నిజమైన సంపన్నులన్నారు. వాకింగ్, వ్యాయామం చేయడం వలన దేహదారుఢ్యం చక్కగా కనపడటమే కాకుండా పూర్తి ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. సెలవు రోజుల్లో సాయంత్రం సమయంలో పిల్లలను ఆటలు ఆడించేందుకు మంచి వాతావరణంలో చిల్డ్రెన్ పార్కు ఏర్పాటు చేసారని ఈఅవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ కో ఆప్షన్ మెంబర్ ఫైజల్ కౌన్సిలర్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తమ తల్లిదండ్రులకు సేవ చేసినంత తృప్తిగా కె.వి రమేష్ రాజు దంపతులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (సమ సమాజం):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మాతా పితరుల సేవాసదనం ఉచిత వృద్ధాశ్రమము నిరాదారులు నిరాశ్రయులైన వృద్ధులకు కెవి రమేష్ రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం , వారం రోజులకు సరిపడా సరుకులు, కూరగాయలు నూనె పప్పు ఉప్పును మొదల గునవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెవి రమేష్ రాజు మాట్లాడుతూ, తల్లిదండ్రులను దైవంగా భావించడం మన భారతీయ సంస్కృతి నేడు సంపాదనే ధ్యేయంగా తన సంసారమే లోకమై, వృద్ధులైన తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న నేటి సమాజం ప్రేమ ఆప్యాయత జాలి కరుణ బదులు స్వార్థం వంచన పగ ప్రతీకారం మనిషి జీవితాన్ని కబలిస్తున్నాయి. పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించిన తల్లిదండ్రుల పోషణ భారంగా భావిస్తున్న తరుణంలో వయో వృద్ధులైన తల్లిదండ్రులను వదులు కోవడానికి కూడా వెనుకాడడం లేదంటే ఇది ఎంతటి దురదృష్టకరమో అర్థమవుతుంది. దానం చేసే చేతుల కన్నా ఆత్మీయతతో స్పృశించే చేతులు మిన్న అంటారు. ఎవరి హృదయం దయాపూరితమో ఎవరి పలుకులు సత్యభూతాలో ఎవరి దేహం పరహితైక ప్రయోజనము అట్టివారిని కలి ఏమి చేయజాలదు. మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా మాతా పితుర్ల సేవా సదనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వారి ఆశీస్సులు తీసుకోవడంలో ఉన్న సంతోషం మరి ఎక్కడ వెతికిన దొరకనిదని సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కె వి రమేష్ రాజు, లయన్ మహేష్ గౌడ్, లయన్ అశోక్ కుమార్, పసునూరి వినోద్, టిఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు, ఆశ్రమం నందు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్క రాసి పెట్టుకోండి

### 18 వార్డు కౌన్సిలర్ కాకుమాను సునీల

**(ఇబ్రహీంపట్నం ఆగస్టు 16 సమ సమాజం):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కాకుమారు సునీల్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ రెండో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రశ్నించే వారిని పోలీసులతో కేసులు పెట్టి వేధిస్తున్నారని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను తన చేతిలో పెట్టుకొని ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను అడ్డుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కు బంగపాటు తప్పదని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బలపడుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు తెరాస పార్టీలో కొంతమందిని చేర్చుకుంటున్నారని అలాంటి వారందరూ మళ్లీ కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు.

# తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ



(మొదటి పేజి తరువాయి) హైదరాబాద్ అబిడ్స్‌లో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అబిడ్స్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల పోరాటాన్ని స్మరిస్తూ ప్రజలంతా జాతీయ గీతాన్ని పాడారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు హైదరాబాద్ అబిడ్స్ జీపీవో కూడలి వద్ద జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. అబిడ్స్ సర్కిల్‌కు చేరుకున్న కేసీఆర్.. నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు కేశవరావు, అసదుద్దీన్ ఒవైసీ జీపీవో నెహ్రూ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర రాజకీయ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు భారీ స్పందన లభించింది. ఒక్క నిమిషం మెట్రోసర్వీసులు ఆగిపోగా.. ఎక్కడికక్కడే ప్రయాణికులు జాతీయ గీతం ఆలపించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ కూడలి వద్ద జనగణమన జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న నగర పౌరులు స్వాతంత్య వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన ఉద్వేగభరితంగా జరిగింది. ప్రజలంతా ఒకేచోట ఏకమై జనగణమన గీతాన్ని ఆలపించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంటే.. ఒకే గొంతుకలో వినిపించిన జాతీయ గీతంతో తెలంగాణం మురిసిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రజలంతా ఒకేచోట ఏకమై.. ఒకే గొంతుకలో జనగణమన గీతాన్ని ఆలపించారు. ఆ ఒక్కక్షణం రాష్ట్రమంతా ఉద్వేగానికి లోనైంది. ప్రతి ఒక్కరి కళ్లు 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని గుర్తు చేసుకుంటూ చెమ్మగిల్లాయి.పాల్గొన్నారు.సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన కూడళ్లు త్రివర్ణాలతో కళకళలాడాయి. అబిడ్స్ జీపీవో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలు, రంగుల బ్యానర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం కోసం ట్రాఫిక్ పోలీసులు అన్ని కూడళ్ల వద్ద రెడ్ సిగ్నల్ వచ్చేలా ఏర్పాటు చేశారు. జాతీయ గీతాలాపన ముగిసే వరకు వాహనాలన్ని కూడళ్ల వద్ద నిలిపివేశారు. వాహనదారులతో పాటు ట్రాఫిక్ పోలీసులూ జాతీయగీతాన్ని ఆలపించారు. సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నియమాలను చెప్పేందుకు ఏర్పాటు చేసిన మైకుల్లోనూ జాతీయ గీతం వినిపించారు. హైదరాబాద్ ట్రాఫిక్ సంయుక్త సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా ప్రశాంతంగా ఈ కార్యక్రమం జరిగింది. సామూహిక జాతీయ గీతాలాపన ముగిసిన తర్వాత వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిగ్నళ్లను నిర్వహించారు. సిగ్నల్స్ వద్ద నిమిషం పాటు రెడ్ సిగ్నల్ ఇచ్చి అంతా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాటు చేశారు.

# తెలంగాణ ఏర్పాటు వల్లనే వికారాబాద్‌కు జిల్లా

(మొదటి పేజి తరువాయి) కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో నేను ఎప్పుడు ఈ ప్రాంతానికి వచ్చిన ప్రజలందరూ రంగారెడ్డి జిల్లా కార్యాలయాలు వికారాబాద్‌లో పెట్టాలని కోరారు. తెలంగాణ వస్తే భగవంతుని దయ వల్ల వికారాబాద్‌నే జిల్లా చేసుకుందామని చెప్పాను. చేశాను. అద్భుతమైన పరిపాలన భవనం నిర్మించుకున్నాం. ఇవాళ ఈ భవనాన్ని ప్రారంభించుకున్నందుకు సంతోషంగా ఉంది. శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. గతంలో ఇక్కడ టీబీ దవాఖాన ఉండేది. వికారాబాద్‌కు మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీ మంజూరైంది. మీ ఊరికి పోయిన తర్వాత మీ పెద్దలతో చర్చ పెట్టాలి. తెలంగాణ రాకుంటే వికారాబాద్ జిల్లా అయ్యేదా? మెడికల్ కాలేజీ వచ్చేదా? డిగ్రీ కాలేజీ వచ్చేదా? అనే విషయాలపై ఆలోచించాలి. తెలంగాణలో జరుగుతన్న కార్యక్రమాలు ప్రతి ఊర్లో, ప్రతి ఇంట్లో జరుగుతున్నాయన్న విషయాలు మీ అందరికీ తెలుసు. గతంలో మన వ్యసాయం ఎట్ల ఉండేది. పెన్షన్ ఎంత వచ్చేది..? బియ్యం ఎన్ని కిలోలు ఇచ్చేది? కరెంట్ ఎన్ని గంటలు వస్తుండే?.. ఇవన్నీ గమనించాలి. పలు సందర్భాల్లో అనేక రకాల చర్చలు జరుగుతాయి. వాస్తవాన్ని యావత్ ప్రజలు చర్చించాలి. దాని ప్రకారమే మన నిర్ణయాలు ఉండాలి. 58 ఏండ్లు చాలా బాధలు పడ్డది తెలంగాణ. గతంలో ఉద్యమం సఫలం కాలేదు. ఫలితం రాలేదు. పిల్లలు చనిపోయారు కానీ ఉద్యమం గెలవలేదు. సమైక్యవాదులు గెలిచారు. తెలంగాణ వస్తే రంగారెడ్డి జిల్లా భూముల ధరలు పడిపోతాయని దుష్ప్రచారం చేశారు. ఇప్పుడు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు భూముల ధరలు డిమాండ్ ఉన్నాయి. ఇవాళ తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే.. వేరే రాష్ట్రాల్లో మూడు, నాలుగు ఎకరాలు కొంటున్నారని కెసిఆర్ అన్నారు. తెలంగాణ ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. సందర్భం, ఎలక్షన్లు వచ్చిప్పుడు రకరకాల వారు వస్తుంటారు. వాస్తవం మనం ఆలోచించాలి. యావత్ తెలంగాణలో ఏ విధంగా పరిస్థితులు ఉండే. మంచినీళ్ల కోసం గోపపడ్డాం. ఇవాళ మిషన్ భగరీథద్వారా పరిశుభ్రమైన నీరు అందిస్తున్నామని కేసీఆర్ తెలిపారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించాక కలెక్టరేట్‌లో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్వర్ రెడ్డి, కాలే యాదయ్య, పైలట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నేపల్లిలో సమీకృత కలెక్టరేట్ కు ప్రభుత్వం 34 ఎకరాల భూమి కేటాయించింది. మొత్తం రూ.60.70కోట్లు వెచ్చించి కలెక్టరేట్ నిర్మాణం చేపట్టింది. మొత్తం 42 విభాగాలు ఇక్కడ నుంచి పనిచేయనున్నాయి. అంతకుముందు నూతనంగా నిర్మించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కవి సమ్మేళనం

### మెదక్ జిల్లా కలెక్టర్ రమేష్



**మెదక్, ఆగస్టు 16 (సమ సమాజం):** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన కవి సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన కవి సమ్మేళనంలో జిల్లా నుంచి వచ్చిన కవులు తమ కవితలు, పాటలను వినిపించి అక్కడున్న అహుతులనుఅలరింపచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ. కవులు, కళాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటోందన్నారు. కవులను ప్రోత్సహిస్తూ వారిని అన్ని రకాలుగా గౌరవిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవులు, కళాకారులకు కొదవలేదని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆయా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నందున కవులు, కళాకారులకు గౌరవమిస్తూ కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ రమేష్ వివరించారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, జడ్పీ ఈసీవో వెంకట శైలేష్, డీపీవో తరుణ్ కుమార్, డీఎస్వో శ్రీనివాస్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, ఇరిగేషన్ జిల్లా అధికారి శ్రీనివాస్ రావు, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, డీఈవో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెప్మా పీడీ ఇందిర, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధు సహకారంతో ఫ్రెండ్స్ ఫ్యామిలీ దాభాని ప్రారంభించిన ఎమ్మెల్యే ఛంటి క్రాంతికిరణ్



**ఆందోల్, జోగిపేట్, ఆగస్టు 16 (సమ సమాజం):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలో దళిత బంధు మొదటి విడతలో భాగంగా బుడ్డాయిపల్లి బొల్లారం బుజ్జమ్మ గారు దళిత బంధు పథకం ద్వారా రాంసాన్ పల్లి రహదారి వద్ద ఫ్రెండ్స్ ఫ్యామిలీ దాభాని ఏర్పటు చేసుకోని గౌరవ అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారి చే ప్రారంభించారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే పథకం దళిత బంధు దళిత బంధు పథకంతో ఆర్థికంగా ఎదగడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారని ఇంతింతై వటుడింతై అన్నట్లు ఒక్క దాభా తో పలు చోట్ల బ్రాంచులు నెలకొల్పేల అభివృద్ధి చెందాలని అన్నారు. మా ఎదుగుదలకు ఆర్థికంగా సహాయం చేస్తున్న కేసీఆర్ గారి కృతజ్ఞతలు తెల్పారు కేసీఆర్ గారి రుణపడి ఉంటాం అని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ, ఎంపీఓ, వరం అధ్యక్షులు వీరా రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, బిజిలిపూర్ సర్పంచ్ పద్మయ్య, రామంసాన్ పల్లి సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజల్ మున్సిపాలిటీలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ,సామూహిక జాతీయ గీతాలాపన



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (సమ సమాజం):** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా యంజాల్ మున్సిపాలిటీలా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ , బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, బాల కార్తికేయ మొదలగు పాఠశాల విద్యార్థులతో వాడవాడలా ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రామిరెడ్డి, కౌన్సిలర్స్ కడారి శ్రీలత అనిల్ కుమార్, కౌశిక ఐలయ్య,మేతరి అనురాధ దర్శన్, ఎస్సై కృష్ణయ్య, డిఈ, ఏఈ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు, నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీసు అధికారులు, నలుమూలల వాహనదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.




# చలన చిత్రం



## చిరుతో ఆటోజానీకి మళ్లీ ప్రిపేర్

మెగాస్టార్ చిరంజీవి, డేరింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో సినిమా అంటే అటు మెగా అభిమానుల్లో ఇటు ప్రేక్షకుల్లో కలిగే ఉత్సాహం అంతా ఇంతా కాదు.ఈ కాంబోలో సినిమాను ప్రకటిస్తే వచ్చే మొదలయ్యే అంచనాలు కూడా ఊహించడం కష్టం. గతంలో ఓ సారి మెగాస్టార్, పూరి కలయికలో 'ఆటోజానీ' అనే టైటిల్‌తో సినిమా ఉండబోతుందని వార్తలు వచ్చాయి. అన్నీ అనుకున్నట్టుగా గనక జరిగి ఉంటే మెగా 150గా ఇదే ప్రాజెక్ట్ వచ్చి ఉండేది. అయితే, ఫస్టాఫ్ కథ బావుంది గానీ, సెకండాఫ్ అంతగా మెగాస్టార్‌ని ఇంప్రెస్ చేయలేకపోవడంతో ఆగిపోయిందని ఫైనల్‌గా పూరినే చెప్పారు.ఆ తర్వాత వరుసగా మెగాస్టార్ సినిమాలను కమిటవుతూ..వాటిని పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. ఇక పూరి కూడా విజయ్ దేవరకొండతో బ్యాక్ టు బ్యాక్ 'లైగర్', 'జనగణమన' సినిమాలను చేస్తూ బిజీగా ఉన్నారు. అయితే, అనూహ్యంగా మెగాస్టార్ నటిస్తున్న 'గాడ్ ఫాదర్' సినిమాలో పూరి గెస్ట్ రోల్ చేయడం..ఈ సమయంలోనే మళ్ళీ ఇద్దరి మధ్య 'ఆటోజానీ' సినిమా ప్రస్తావన వచ్చినట్టు తాజాగా వార్త ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. లైగర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి కూడా మెగాస్టార్‌ని ముఖ్య అతిథిగా పిలిచేందుకు పూరి ప్లాన్ చేస్తున్నారట. అలాగే, ఫ్రెష్‌గా 'ఆటోజానీ' కథను మార్పులు చేర్పులు చేసి వినిపించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాలలో టాక్ వినిపిస్తోంది. ఈ టాక్ అలా బయటకు రావడంతోనే 'ఆటోజానీ' ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో కొత్త ఆశలు మొదలయ్యాయని సోషల్ మీడియాలో న్యూస్ వైరల్ అవుతోంది.



## అలా యమలీలలో అడుగు పెట్టిన ఇంద్రజ

యమలీల'సినిమాలో ముందు గుర్తు చేసుకునేది 'నీ జీను ప్యాంటు చూసి బుల్లెమ్మో' అనే పాటనే. అంతగా ఈ పాట పాపులర్ అయింది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ అవకాశం ఎలా వచ్చిందో సీనియర్ నటి ఇంద్రజ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. 'యమలీల' లాంటి బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత ముప్పై సినిమాలకు పైగా హీరోయిన్‌గా నటించారు. ఇంద్రజ హీరోయిన్‌గా అంతగా క్రేజ్ తెచ్చిన సినిమా 'యమలీల'. అయితే, ఈ సినిమాలో ఎంపిక కావడానికి కారణం 'జంతర్ మంతర్' అనే మూవీ. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలో సెట్స్‌కి వెళ్ళిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి షూటింగ్ సమయంలో ఇంద్రజ పర్ఫార్మెన్స్ చూసి ఆయన యమలీల సినిమా కోసం అనుకుంటున్న అమ్మాయి ఇలాగే ఉండాలని ఫిక్సై ఆ సినిమాకు ఎంపిక చేసుకున్నారట. తాజాగా ఈ విషయాన్ని స్వయంగా ఇంద్రజ చెప్పుకొచ్చారు. 'యమలీల' బ్లాక్ బస్టర్ అవడంతో సూపర్ స్టార్ కృష్ణ, బాలకృష్ణ, మమ్ముట్టి, మోహన్‌లాల్ లాంటి స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా నటించే అవకాశాలు అందుకున్నారు.ఇక పెళ్లి తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న ఇంద్రజ, మళ్ళీ అక్క, వదిన, తల్లి పాత్రల్లో నటిస్తూ అలరిస్తున్నారు. అలాగే, బుల్లితెరపై ప్రసారమవుతున్న పాపులర్ షోకి జడ్జ్‌గానూ వ్యవహరిస్తున్నారు.



## సూపర్‌హిట్ టాక్‌తో దూసుకెళ్తున్న కార్తికేయ–2

ఈ నెల 13న విడుదలైన కార్తికేయ 2 హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది. మైథలాజికల్ అడ్వెంచరస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది ఈ మూవీ. బాలీవుడ్‌లో కార్తికేయ 2 లిమిటెడ్ స్క్రీన్స్ తో రిలీజ్ అవ్వగా అక్కడ కూడా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ మూవీ కలెక్షన్స్ 300శాతం జంప్ అయి లాల్ సింగ్ చద్దా, రక్షబంధన్ మూవీలు కూడా అందుకోలేని ఫీట్‌ను సాధించింది. కార్తికేయ 2 ట్రెండ్‌పై ప్రముఖ సినీ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. శనివారం ఈ మూవీ 7లక్షలు వసూల్ చేయగా..ఆదివారం 28 లక్షలు వసూల్ చేసినట్లు తరణ్ ఆదర్శ్ తెలిపారు. బాలీవుడ్‌లో రీసెంట్ రిలీజైన అమిర్ ఖాన్ లాల్ సింగ్ చద్దా, అక్షయ్ కుమార్ రక్షాబంధన్ చిత్రాలు బాక్సాఫీస్ ను మెప్పించలేకపోయాయి. అయితే అనూహ్యంగా కార్తికేయ 2 బాలీవుడ్ లో సత్తా చాటుతుండడం విశేషం. అటు యూఎస్‌లోనూ ఈ మూవీ భారీ వసూళ్లను రాబడుతోంది. తొలిరోజే ఈ మూవీకి సాలిడ్ ఓపెనింగ్స్ వచ్చాయి. చందూ మొండేటి డైరెక్షన్ లో వచ్చిన ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించగా.. బాలీవుడ్ నటుడు అనుపమ్ కేర్ ఓ కీలక పాత్రలో నటించారు. గతంలో వచ్చి హిట్ కొట్టిన కార్తికేయ మూవీకి సీక్వేల్ గా ఈ మూవీ తెరకెక్కింది. అయితే కార్తికేయలాగే సీక్వేల్ కూడా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తోంది.



## పరాజయాలు ఎదురైనా క్రేజ్ తగ్గని పూజా

ఒకసారి స్టార్‌డమ్ వచ్చిందంటే జయాపజయాలతో సంబంధం లేకుండా ఆ క్రేజ్ కొనసాగుతుంది. ప్రస్తుతం అలాంటి స్టార్ స్టేటస్‌ను ఎంజాయ్ చేస్తోంది పూజా హెగ్డే. ఈ ఏడాది సౌత్‌లో హీరోయిన్‌గా వరుస పరాజయాలు ఎదురైనప్పటికీ ఆమెకు క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇటు సౌత్, అటు నార్త్ లో వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవల షూటింగ్స్ మధ్య చిన్న గ్యాప్ రావడంతో నెల రోజుల పాటు ఫారిన్ వెకేషన్‌కు వెళ్లింది. ఇటీవలే హాలీడే టూర్ నుంచి తిరిగొచ్చిన పూజ, వచ్చీరాగానే సల్మాన్ మూవీ 'భాయిజాన్' షూటింగ్‌తో బిజీ అయింది. ఓ చిన్న షెడ్యూల్ కోసం సల్మాన్, పూజ కలిసి లడఖ్ వెళ్లారు. నాలుగు రోజుల పాటు అక్కడ షూటింగ్ జరగనుంది. తిరిగి ముంబై చేరుకుని మేజర్ సీన్స్‌తో పాటు యాక్షన్ సీన్స్ తీయనున్నారు. అక్టోబర్‌కు షూటింగ్ పూర్తిచేసి డిసెంబర్‌లో రిలీజ్ చేయనున్నారు. ఇది కాక విజయ్ దేవరకొండతో కలిసి 'జనగణమన'లో నటిస్తోంది పూజ. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో మహేష్‌కి జంటగా నటించబోతోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in